# నీతిగల బ్రహ్మచర్యం

విశ్వం

అది-అసలే కోతి తిన్నగా వుండకుండా కల్లు తాగింది పైగా దానికి వేపకాయంత వెర్రిపట్టింది, ఇది చాలదన్నట్టు కాల్లో తుమ్మముల్లు గుచ్చుకుంది (కళ్లల్లో ములు గుచ్చుకునే బడుద్ధాయిలకన్నా కాల్లో ముల్లు గుచ్చుకున్న వెర్రికోతే నయం)

రోడ్డునపడి కుంటుకుంటూ నడుస్తుండగా ఆ కోతికి "గాంధీ హెయిర్ కటింగ్ సెలూన్" కనిపించింది లోపలికి ఓ గెంతు గెంతింది 'బాబ్బాబ్బాబు! కాల్లో ముల్లు తియ్యి' అంటూ అక్కడున్న గురవయ్యని ప్రాధేయపడింది నిజానికి గురవయ్యకి పనిచేయాలనిపించలేదు కానీ వచ్చింది కోతి, పైగా కల్లు తాగివుంది క్రాస్‌కూస్తో వెర్రికలిగివుంది-అంచేత ముల్లు తీసి అవతల పడేశాడు. 'థాంక్యూ మళ్ళీ వస్తాను' అంది కోతి 'నో మెన్షన్ రావద్దు' అన్నాడు గురవయ్య కోతి పళ్ళికిలించబోయి, గురవయ్య మూతి తన మూతికన్నా అధ్వాన్నంగా వుందని మానేసింది అటూ ఇటూ తిరిగి, మళ్ళీ రెండు పెగ్గులు ప్రభుత్వ సారా వేసుకుని గురవయ్య దగ్గిర కొచ్చింది ఏమిటి సంగతి అన్నాడు గురవయ్య

"నా ముల్లు నాకిచ్చెయ్" అంది కోతి

"అది ఎప్పుడో బైట పడేసాను" అన్నాడు గురవయ్య

"అదేం కుదరదు నా కాల్లో గుచ్చుకుని, నన్ను ఎంతో ప్రేమగా చూసుకున్న నా బుజ్జిముల్లుని నాకిచ్చెయి"

"అది బుజ్జిముల్లుకాదు-తుమ్మముల్లు"

"యతి అంటే ప్రతి అంటున్నావు"

"అసలు నీకు మతి వుంటేగా"

"ఏమిటి నాకు మతిలేదా! నీకే మతి లేదు నీ సెలూన్‌కి మతిలేదు నువ్వు బైట తగిలించిన బోర్డుకి మతిలేదు నా ముల్లు ఇవ్వనంటున్నావుగా ఏంచేస్తానో చూడు"

"నేను చూస్తుండగా నువ్వు ఏమీ చేయలేవు అన్నాడు గురవయ్య కోపంగా

వెంటనే అక్కడున్న ఓ కత్తిని దొరికించుకుని బైటకు పరిగెత్తింది కోతి అలా పరిగెత్తి పరిగెత్తి ఓ చిన్న సైజు అడవిలోకొచ్చింది కోతి అక్కడ భీమారావు అనే అతను చేత్తో కట్టెలు కొడుతున్నాడు

"పిచ్చివాడా, చేత్తో కట్టెలు కొడతారా [illegible]రైనా" అంది కోతి

"మరేం చేయమంటారు, నాదగ్గిర గొడ్డలికానీ, కత్తికానీ లేవు" అన్నాడు



అంగీతే జుట్టు, అందకపోతే కాళ్లు పట్టుకొ గల ద్రామారావు

అతని అభినయానికి బోల్తు జాలి పడిపోయింది వెర్రికోతి. వెంటనే తనవద్ద వున్న కత్తి తీసి అతని కిచ్చింది

"ఇదీ బార్బర్‌షాపులో కత్తిః


వుందేమిటండీ-హుఁ అంటే, మీరు ఎత్తుకొచ్చారని కాదనుకోండి-అలా కనిపిస్తోందంటున్నానన్నమాటండి సరే ఇవ్వండి పనికొస్తుందేమో చూస్తాను అంటే-ఇది ఎంతవరకు పనికొస్తుందా అని ఆలోచిస్తున్నానండి పోనీ-ఇవ్వండి" అంటూ తనకు తెలిసిన కూచిపూడి, కథాకళి, భరతనాట్యం కూడా ఒకేసారి అభినయించడం మొదలుపెట్టాడు

ఆ అభినయాన్ని కనులారా తిలకించిన వెర్రికోతికి దిమాక్ కరాబై ఆ కత్తిని భీమారావు చేతిలో పెట్టింది వెంటనే ఆ చుట్టుపక్కలున్న చెట్లెక్కి ఫలహార సేవ కానిచ్చింది

భీమారావు ఆ కత్తిని మడిచి పంచెలో దాచుకుంటే ఇంటికెళ్ళాక గడ్డానికి ఉపయోగిస్తుంది కదా అనుకున్నాడు కోతి చూస్తుండగా కొన్ని కట్టెలు కొడితే, అది వెళ్ళిపోయాక కత్తి ఇంటికి తీసుకెళ్ళి పదును పెట్టి గడ్డానికి వాడకోవచ్చునని కట్టెలు కొట్టబోయాడు కత్తి విరిగి రెండు ముక్కలైంది భీమారావు పంచె వూడింది కోతి వచ్చి అతనిముందు నిలిచింది

"మీరిచ్చిన కత్తేమో విరిగిపోయిందండి అంటే అసలు ఆ కత్తితో కట్టెలు కొట్టకూడదనకోండి కానీ " అంటూ భీమపురాణం మొదలవుతుండగానే కోతి కట్టెలమోపుతోసహా చెట్టెక్కిపోయింది భీమారావు కాసేపు కోతిచేష్టలన్నీ ప్రదర్శించి చివరకు ఈ కథంతా చెప్పడానికి మరో కోతని వెదకే ప్రయత్నంలో పడ్డాడు.

అదే అడవిలో పేదరాశి పెద్దమ్మ అనే ఆవిడుంది ఆవిడ వొట్టి దద్దమ్మయినా వడలు, అవడలు ఆ అడవిలో అందరికన్నా బాగా చేస్తుంది కోతి ఆవిడ దగ్గిరకెళ్ళి 'ఈ అడవిలో వుండికూడా ఎండుటాకులు, చిన్నచిన్న పుల్లలు పెట్టి వంట చేయడమేమిటీ, ఈ కట్టెలు తీసుకో' అంది చిన్న స్టీలు చెంబాకోసం ఆరు పేంట్లు, మూడు చీరలు తీసుకున్న మనిషిలా ఆవిడ మహదానందంతో కట్టెలు తీసుకొని పొయ్యిలో పెట్టింది పొయ్యి కణకణ మండుతుంటే వడలు, అవడలుతోబాటు మినపరొట్టెకూడా చేసేసింది పెద్దమ్మ ఇంతలో మళ్ళీ కోతి ప్రత్యక్షమైంది కట్టెలబదులు రొట్టె తీసుకెడుతున్నానని చెప్పడం, తీసుకెళ్ళడం కూడా చేసేసింది అడవిలోంచి వూరి పొలిమేరలలోకి వచ్చిన కోతికి వానాకాలంలో మల్లెపూల వాసన గుప్పుమంది ఇంకొంచెం నడిస్తే సర్వవిధాలా శ్రేష్ఠంగా నిలువెత్తు మల్లెదండలు తయారుచేస్తూ తోటమాలి కనిపించాడు అతగాడు ఆకలితో అలమటిస్తున్నాడు కోతి అతనికి రొట్టె ఆఫర్ చేసింది తినడం పూర్తవగానే మంచినీళ్ళిచ్చి అవికూడా తాగాక, "నా రొట్టె నాకిచ్చెయ్" అంది అడవి రొట్టె తిన్నాడేమో తోటమాలికొక్కపం వచ్చి, "నేనివ్వను, నీ దిక్కున్నచోట చెప్పుకో" అన్నాడు వెంటనే ఆ రెండు దండలూ పుచ్చుకుని కోతి చెట్టుమీద చిటారు కొమ్మకు చేరుకుంది 'ఈ దండలు రాజుగారింట్లో పెళ్ళికోసం అష్టకష్టాలు పడి వానాకాలంలో వీటిని తయారుచేసేను నాకిచ్చేయి" అన్నాడు కోతి ఇవ్వలేదు నగరాని కొచ్చింది




దండలను భద్రంగా దాచి రాజుగారింట్లో వెళ్ళికొచ్చింది సమయానికి తోటమాలి దండలు తీసుకురాలేదని రాజుగారు అగ్గి మీద గుగ్గిలంలాగా భగ్గుమంటున్నాడ "వాడి తల నరికి కోట గుమ్మానికి కట్టండి" అన్నాడు "వద్దు. ఇప్పటికే మీరు నరకించిన తలలతో మీ కోట గుమ్మం నిండిపోయి కంపు కొడుతోంది మీకొకావల్సిన దండలు నేనిస్తాను" అంది కోతి

"మల్లెదండలే కావాలి" అన్నాడు రాజు తెచ్చి ఇచ్చింది కోతి. వెళ్ళయిపోయింది. దండలు నలిగిపోయాయి వాడిపోయాయి రాలిపోయాయి కోతి దండలు కావాలని అడిగింది లేదంటే పెళ్ళికూతురుతోసహా మాయమై, సరిగ్గా కథలోలాగే "ముల్లు పోయె కత్తివచ్చె ఢాంఢాం కత్తిపోయె కట్టెవచ్చె ఢాం ఢాం" అంటూ పాట ప్రారంభించింది

రాకుమార్తె కళ్ళలో నీళ్లు పెట్టుకుని "నీకు దండం పెడతాను నన్ను నా భర్త వద్దకు చేర్చు" అంది ఆ కన్నీరు చూసి కోతి జాలిపడి ఆమెను భర్తవద్దకు చేర్చింది కళింగ దేశపు రాకుమార్తెకు కన్నుకొడదామనుకుంటున్న ఆమె భర్త కోతితో, "నువ్వనలే కోతివి, నిన్నెవరు నమ్మమన్నారు నా భార్యను లేవదీసుకు పోయావు నాతిగల బ్రహ్మచర్యంమీద నాకు నమ్మకం లేదు మీ ఇద్దరికీ ఎలాంటి సంబంధం లేదని ఎలా నమ్మడం?" అంటూ ప్రశ్నించాడు.

"అధికారంతోటి, డబ్బు మదంతోటి కళ్లు మూసుకుపోయినవారికి వెదడు మోకాలలో వుంటుందని నా కిప్పుడే అర్థమైంది నీ భార్యకు నాకు సంబంధం వుండడానికి ఆస్కారమే లేదు ఎందుకంటే నేను ఆడకోతిని" అంటూ వెళ్ళిపోయింది కోతి, ★